# ఏసీబీ వలలో అవినీతి చేప

సత్యవేడు : ఏసీబీ వలలో ఓ అవినీతి చేప దొరికింది. సత్యవేడు మండలం రాజగోపాలపురానికి చెందిన ప్రజాప్రతినిధి భర్త నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వె%నం సోమవారం మండలంలో చర్చాంశనీయంగా మారింది. ప్రజలకు తాగునీటిని పంపిణీ చేసిన విషయంలో వ్యయం చేసిన నిధులకు బిల్లులు మంజూరు చేసేందుకు మామూళ్లకు ఆశపడటంతో అతని మెడకు చుట్టుకుంది. ఇందుకు గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ వేదికైంది. ఏసీబీ డీఎస్పీ శంకర్‌రెడ్డి కథనం ప్రకారం.. సత్యవేడు మండలం రాజగోపాలపురం పంచాయతీలో ఈ ఏడాది మేలో వేసవికాలం దృష్ట్యా మండుటెండల కారణంగా తాగునీటి ఎద్దడి నెలకొంది. ఈ గ్రామ సర్పంచి రాధిక చొరవ తీసుకొని సమీపగ్రామం నుంచి ప్రత్యేక ట్యాంకుల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేసి దాహార్తిని తీర్చారు. గతకొన్నాళ్లుగా బిల్లులను మంజూరు చేసేందుకు రూ.20వేలు డిమాండ్ చేయడంతో మరో గత్యంతరం లేక సర్పంచి రాధిక భర్త రోశయ్య తిరుపతి అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు పక్కాప్రణాళికతో వ్యూహం రచించారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

# ఆస్పత్రుల అభివృద్ధితో పేదలకు మెరుగైన సేవలు

## జయప్రకాష్ నారాయణ



తిరుపతి : ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు పెంచడం ద్వారా రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించవచ్చని లోక్‌సత్తా పార్టీ జాతీయ నాయకుడు జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. సురాజ్య యాత్రలో భాగంగా ఆయన తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రిని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలను ఆరాతీసి, పరిశీలించారు. అందులో భాగంగా ఆయన రుయా సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్‌తోపాటు అధికారులతో సమావేశమై ఆసుపత్రుల విభాగాలు, పనితీరు, నిధుల కేటాయింపుపై వివరాలను తెలుసుకున్నారు. అనం తరం రుయా చిన్నపిల్లల ఆసుపత్రిని పరిశీలించి అక్కడ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు సంవత్సరానికి రూ.2వేల కోట్లు చెల్లిస్తోందని... అయితే రాష్ట్రంలోని 11 బోధన ప్రభుత్వ ఆసుపత్రులకు అంతపెద్దమొత్తంలో నిధులను కేటాయిం చడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా పేదలకు మెరుగైన వె%ద్యసేవలను అందించవచ్చని తెలిపారు. ఆసుపత్రులకు వచ్చే వె%ద్యులకు వారి కష్టానికి తగిన వేతనాలను ఇవ్వాలని సూచించారు.

పీహెచ్‌సీలు బలోపేతం చేయాలి

రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వెళ్లే వారు నూటికి 15 శాతమేనని మిగిలిన వారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని జేపీ తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగులుగా ఉన్న ఎంబీబీఎస్ వైద్యులను నియమించుకుని పీహెచ్‌సీల్లో సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఏడాదికి 12లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులు మరణిస్తున్నారని, సుమారు 6లక్షల మంది వైద్యఖర్చులతో పేదలుగా మారు తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ యాత్రలో భాగంగా వీటన్నింటిపై క్షుణ్ణంగా పరిశీలన జరిపి పరిష్కరించేందుకు తగిన సూచనలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించనున్నట్లు వెల్లడించారు. భారతదేశంలో వైద్యసేవలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు జాతీయ ఆదాయంలో ఒక్కశాతమేనని ప్రపంచ దేశాలతో పోలిస్తే ఈ మొత్తం చాలా తక్కువని తెలిపారు. అదే సమయంలో వె%ద్యానికి నిధులను పెంచడంతోపాటు తగిన మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా రోగులకు మెరుగైన వె%ద్యసేవలను ప్రభుత్వమే అందించవచ్చని తద్వారా ప్రజల నుంచి మంచి స్పందనను పొంది ఓట్లు పొందొచ్చన్నారు. అయనతోపాటు రుయా ఆర్‌ఎంవో డాక్టర్ శ్రీహరి, డాక్టర్ మార్కండేయశర్మ, లోక్‌సత్తా పార్టీ నాయకులు బెల్లం కొండ సురేష్, సిద్దయ్యనాయుడు తదితరులు ఉన్నారు.

# ఖోఖోలో చిత్తూరు బాలుర జట్టు విజయకేతనం

బుచ్చినాయుడుకండ్రిగ : 63వ రాష్ట్ర స్థాయి అండర్-14 ఖోఖో పోటీలు బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిశాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో తిరుపతి పార్లమెంటు సభ్యుడు వర్రపసాద్, సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య, భాజపా నాయకుడు కోలా ఆనంద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తుదిపోటీలు కావడంతో మైదానంలో క్రీడాభిమానుల కేరింతల మధ్య ఉత్సాహంగా సాగాయి. బాలుర విభాగం... తుది పోరులో చిత్తూరు, ప్రకాశం జిల్లాల జట్లు తలపడగా చిత్తూరు జట్టు విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో ప్రకాశం జిల్లా, తృతీయ స్థానంలో గుంటూరు జిల్లా జట్లు నిలిచాయి. బాలికల విభాగం.. తుదిపోరులో ప్రకాశం, కడప జిల్లాల జట్లు పోటీపడగా ప్రకాశం జట్టు విజయం సాధించింది. ద్వితీయ స్థానం కడప జిల్లా, తృతీయ స్థానాన్ని చిత్తూరు జిల్లా జట్లు సాధించాయి. అనంతరం జాతీయ స్థాయిలో మహారాష్ట్రలో జరగనున్న ఖోఖో పోటీలకు రాష్ట్ర స్థాయి బాల, బాలికల జట్లను నిర్వాహకులు ఎంపిక చేశారు. రాష్ట్ర బాలుర ఖోఖో జట్టు సభ్యులు: జి.వెంకటేష్-చిత్తూరు, సింహాద్రి-చిత్తూరు, శశాంక్-చిత్తూరు, ఫణికుమార్-ప్రకాశం, వంశీ-ప్రకాశం, బాండురాజు-ప్రకాశం, అశోక్‌రెడ్డి-గుంటూరు, మహేష్, సురేంద్ర, మహబూబ్, తేజేశ్వరరావు, దామోదరరెడ్డి. రాష్ట్ర బాలికల ఖోఖో జట్టు సభ్యులు: శిరీష-ప్రకాశం, రమ్యఅఖిల-ప్రకాశం, శశికళ-ప్రకాశం, హేమవతి-కడప, నాగలక్ష్మి-కడప, సాయిఈశ్వరి-చిత్తూరు, శృతి-చిత్తూరు, శ్రీలక్ష్మి-గుంటూరు, శారద-కర్నూలు, హేమ-విశాఖపట్నం, రేవతి-విజయనగరం, లత-చిత్తూరు. కార్యక్రమంలో నిర్వాహక ఛైర్మన్ విజయకుమారి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి కేశవులు, పోటీల నిర్వాహక కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, పాఠశాల ఉధ్యాయినీ, ఉఫాధ్యాయులను తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్నార్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా



గుడివాడ : ఏఎన్నార్ కళాశాలకు పదేళ్ల పాటు స్వయం ప్రతిపత్తి (అటానమస్ స్టేటస్) హోదా కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని కళాశాల పాలకవర్గ కార్యదర్శి, కరస్పాండెంటు పర్వతనేని నాగేశ్వర రావు పేర్కొన్నారు. కళాశాల యూజీసీ సెమినార్ హాలులో అధ్యాపకులకు, సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దశాబ్దకాలంగా విద్యార్థులకు ఉత్తమసేవలు అందిస్తూ మెరుగైన విద్యనందించడంలో భాగంగా కళాశాల యాజమాన్యం స్వయం ప్రతిపత్తి హోదాకోసం దరఖాస్తు చేసుకుందన్నారు. ఈ క్రమంలో యూజీసీ బృందం కళాశాలలోని అన్నిరకాల సౌకర్యాలు, విద్యాప్రగతిని పరిశీలించి కళాశాలకు 2018-19 నుంచి పదేళ్లపాటు స్వయం ప్రతిపత్తిహోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు చెప్పారు. దీనివల్ల గుడివాడ పరిసర ప్రాంత విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించవచ్చని తెలిపారు. అంతేకాకుండా మారుతున్న పరిస్థితులకనుగుణంగా వస్తున్న అధునాతన కోర్సులను భవిష్యత్‌లో అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. కోశాధికారి కేఎస్ అప్పారావు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాలు విద్యాప్రగతి, అధ్యాపకుల భోదన సామర్థ్యం కారణంగా కళాశాలకు అటానమస్ స్టేటస్ లభించిందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శంకర్ మాట్లాడుతూ రానున్న పదేళ్ల తరువాత అటానమస్ స్టేటస్‌తో ఈ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీగా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాజశేఖర్, డైరెక్టర్ పీజేఎస్‌కుమార్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శివనాథ్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో బాలుర గురుకుల పాఠశాల సిద్ధం

గుంటూరు : నిరుపేద విద్యార్థులకు గురుకుల విద్యా వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు అదనంగా సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను మంజూరు చేసింది. భవనాల నిర్మాణాలకు నాబార్డు రూ.21.12 కోట్ల నిధులను విడుదల చేసింది. సత్తెనపల్లి పట్టణ సమీపంలో దీనిని ఏర్పాటు చేయనున్నారు. 2017-18 విద్యా సంవత్సరంలోనే పాఠశాలను ప్రారంభించేందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ అధికారులు చర్యలు తీసుకున్నారు. సత్తెనపల్లి పట్టణంలోని ఎన్ఎస్‌పీ భవనాల్లో తాత్కాలికంగా పాఠశాలను రాష్ట్ర శాసనసభ సభాపతి కోడెల శివప్రసాదరావు ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరంలో 5 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారు. ప్రతి తరఘగతికి 40 సీట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా విద్యా బోధన చేయటంతో పాటు వసతి, భోజన సదుపాయాలు, రాత, పాఠ్య పుస్తకాలను కూడా అందజేస్తుంది. నిరుపేద ఎస్సీలకు ఎక్కువ సీట్లను కేటాయిస్తారు. ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులకు కూడా ప్రవేశాలు కల్పిస్తారు. అద్దె భవనంలో గురుకుల పాఠశాలను ప్రారంభిస్తారని జిల్లా సమన్వయకర్త సి.వి.బి.లక్ష్మి న్యూస్‌టుడేకు తెలిపారు. రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అయ్యన్న పాత్రుడు, ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర గురుకులాల సొసైటీ కార్యదర్శి కల్నల్ రాములు, జిల్లా కలెక్టరు కోన శశిధర్ పాల్గొంటారని వివరించారు.

## ఆర్టీసీలో డ్రైవర్లకు శిక్షణ

మదనపల్లె : రోజురోజుకీ పెరిగిపోతున్న ప్రమాదాలను నివారించే చర్యల్లో భాగంగా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో డ్రైవర్లకు ఈ నెల 24 నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు నెల రోజుల పాటు శిక్షణ కార్యక్రమం చేపట్టాలని..ఆయా జిల్లాలకు చెందిన రీజినల్ మేనేజర్లను యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలోని ఆయా డివిజన్ల పరిధిలో ప్రత్యేకమైన తరగతులతో పాటు డ్రైవింగ్‌లోని లోటు పాట్లను సైతం తెలుసుకుని డ్రైవర్లకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు సాయంత్రంతో సహా రాత్రివేల సైతం డ్రైవింగ్ తీరును ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారు. ప్రతి జిల్లాలో ఆయా డివిజన్లకు చెందిన డివిజనల్ మెకానికల్ ఇంజినీర్లతో పాటు డివిజనల్ మేనేజర్లను శిక్షణ తరగతుల నిర్వహణకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రాంతీయ మేనేజరు పర్యవేక్షణలో చిత్తూరు, తిరుపతి, మదనపల్లె ప్రాంతంలో ప్రత్యేకంగా తరగతులను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమ నిర్వహణకు మదనపల్లె డివిజన్‌కు డివిజనల్ మెకానికల్ ఇంజనీరు నరసింహులు, చిత్తూరుకు డీవీఎం ఎం.వి.కృష్ణారావును, తిరుపతికి సీఎంఈ వి.శ్రీనివాసులును ప్రత్యేక అధికారులుగా ఆర్ఎం నియమించారు. మదనపల్లె పరిధిలో కుప్పం, పీలేరు, స్థానిక రెండు డిపోలకు చెందిన డ్రె%వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# గుంటూరు చేరుకున్న తితిదే 2018 కాలమానిని



నెహ్రూనగర్ : తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) 2018 సంవత్సరానికి ముద్రించిన శ్రీవారి కాలమానిని, దైనందినిలు గుంటూరు నగరానికి చేరుకున్నాయి. స్థానిక తితిదే కల్యాణ మండపంలో వాటిని భద్రపరిచారు. 2018 జనవరి నుంచి డిసెంబర్ వరకు శ్రీవారిని ఒక్కో నెల ఒక్కో అలంకరణలో ముద్రిం చిన అది అమితంగా ఆకట్టు కుంటోంది. తితిదే కళ్యాణ మండపంలో మేనేజర్ గురుమూర్తి, హెచ్‌డీపీపీ సమన్వయకర్త అమ్మడు వీటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ గురుమూర్తి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థఖం వీటిని విక్రయాలకు సిద్ధం చేశామన్నారు. కాలమానిని రూ. 90లు, దైనందిని రూ. 120లుగా అధికారులు నిర్ణయించారని చెప్పారు. మంగళవారం నుంచి తితిదే కళ్యాణ మండపంలో వీటిని భక్తులకు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.

# సీఎం సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి

## ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి



గొల్లనపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్రం వరకు సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. గన్నవరం మండలం గొల్లనపల్లి పాత నాగేంద్రస్వామి ఆలయంలో నాగులచవితి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ.. గొల్లనపల్లి గ్రామం పూర్తిగా మారిపోయిందని, నాగేంద్రస్వామి దీవెనలు మెండుగా ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీ స్వీయ నిధులతో మెట్ట రైతులకు విద్యుత్తు మోటార్లు, విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. ఆంధ్రాను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నారని వివరించారు. నాగేంద్ర స్వామి కరుణతో తనను కర్నూలు జిల్లా నుంచి ఇక్కడకు రప్పించారని పేర్కొన్నారు. భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంకెం కృష్ణారావు, నాగశ్రీ దంపతులను ఆయన అభినందించారు. మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ, ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనగాని రవి, ఎంపీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి పడమట రంగారావు, తెదేపా మండల అధ్యక్షులు పడమట సురేష్, గీత కార్మిక అభివృద్ధి కమిటీ రాష్ట్ర నాయకులు వీరంకి గురుమూర్తి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పలగాని సుధాకర్, నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య, తహసీల్దారు మాధురి, ఎంపీడీవో వె%.ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గౌడ సంఘం నాయకులు, యువకులు ద్విచక్రవాహనాల ప్రదర్శనగా గన్నవరం నుంచి ఉప ముఖ్యమంత్రిని గొల్లనపల్లికి తీసుకువచ్చారు.

# మీకోసంలో 170 వినతులు

చిత్తూరు : జిల్లా సచివాలయంలో నిర్వహించిన కాల్‌యువర్ కలెక్టరు ఫోన్‌ఇన్‌లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి 23 ఫోన్‌కాల్స్ వచ్చినట్లు జేసీ-2 చంద్రమౌళి తెలిపారు. వీటిని నమోదు చేసి ఆయా శాఖల అధికారులకు పంపినట్లు చెప్పారు. అనంతరం మీకోసం ఫిర్యాదుల స్వీకరణలో 170 వినతులు అందినట్లు చెప్పారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 89 వినతులు, గృహనిర్మాణ శాఖ 18, జిల్లా పౌరసరఫరాల శాఖ 14, డీఆర్‌డీఏ 11, పంచాయతీరాజ్ శాఖ 7, వె%ద్యఆరోగ్య శాఖ 4, డ్వామా 8, సాంఘిక సంక్షేమ శాఖ 3, వ్యవసాయ శాఖ 3, విద్యాశాఖ 2, పురపాలక శాఖ 2, ఆర్‌డబ్ల్యూఎస్ 2, పోలీసు 2, విద్యుత్తు శాఖ 2, ఐసీడీఎస్, ఉద్యానవన శాఖ, ఆర్అండ్‌బీ శాఖలకు సంబంధించి ఒక్కో వినతులు వచ్చాయి.


**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు**
**విశాఖపట్నం**
**S.O.P.16/2017**

**Between:-**
**Seela Sudha Rani ...Petitioner**
**And:-**
**Seela Sri Kanth and others ...Respondents**

ఇందుమూలంగా యావన్‌మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ గారి భర్తగారయిన సీల రమేష్‌గారికి వారసురాలుగా (లిగల్‌హెర్)గా డిక్లర్ చేయమని పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఇందలి ప్రతివాదులు కాక ఇంకా ఎవరయిన ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల పైన ఉదహరించిన కోర్టులో **తేది.14-11-2017 దిన ఉదయం 10.30 గం॥లకు** హాజరు అయి మీరు గాని మీ తరపు వకీలు ద్వారా గాని కోర్టు వారికి మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచవలెను. లేనిచో ఉన్న ఆధారాల ప్రకారం పరోక్షంగా తీర్పు చెప్పబడునని ఇందుమూలంగా యావన్‌మందికి తెలియపరచడమైనది.

**K.రవిబాబు**
**అడ్వకేట్**
**పిటీషనర్ తరపు న్యాయవాది**
**విజయనగరం.**
**సెల్ నెం:9440343921**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**S.O.P 10/2017**

**Between:**
**S.Kanakamma D/o.late Karaka Pyditalli**
**karaka Ramudu alias Rambabu ...Petitioners**
**And**
**1) Manager Indian Oil Corporation Ltd.,**
**Scindia, Visakhapatnam.**
**2) General Manager (E.R)**
**Indian Oil Corporation Ltd,**
**139(1), Thabar Gandhisalai**
**Nungem Bakkam, Chennai-800034**
**...Respondents**

**PUBLIC NOTICE**

In the above CASE, SOP 10/2017 Petitioners apply for succession certificate.The honourable court order notice to public any person have any objection, they may be attend to court and submit their objuctions in person or through their advocate on **02-11-2017 10.30AM.** In case there is no objections the Honourable court decide SOP after trail hence this notice to public.

**Sri. N.V.D.S.N.Murthy**
**Advocate for petitioners**
Dt.24/10/17 **Door No.12-15-8,**
Visakhapatnam. **Visakhapatnam-530002**
**Cell No:9492128371**

**IN THE HONOURABLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.243/2017 in O.S.83/2017**

**Between:**
**1. M/s.S.R.G Mineral & Metals, rep.by its proprietor, Sri Naval Kishore Khaitan**
**2. Sri Naval Kishore Khaitan ...Petitioners/Plaintiffs**
**And:**
**1. HDFC Bank, rep.by its Branch Manager, Gajuwaka Branch, Visakhapatnam.**
**2. Bank of Maharashtra, rep. by its Chief Manager, Binayaka Complex**
**3. M/s. Tirupati Fuels Private Limited, rep.by its President, Mr.Ramesh Sharma**
**4. HDFC Bank, Jagadamba Centre Branch, Jagadamba Centre, Visakhapatnam. ...Respondents/Defendants**

**Summons to 3rd respondent**

**To**
**3rd respondent**
**M/s.Tirupati Fuels Private Limited, rep. by its President,**
**Mr. Ramesh Sharma, aged about 57 years, Plot No.21, 30, 31 IDA, Parawada, Visakhapatnam, Andhra Pradesh.**

Whereas the plaintiffs filed the above interim application in the above suit against you and others for the reliefs mentioned therein. Please take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable II Addl. District Judge Court, Visakhapatnam on 20-11-2017 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

**(By order of the Hon'ble Court)**
**Tatavarthy Law Chambers(TLC)**
**T.V.S.K.KANAKA RAJU**
**M.A.S.PRABHA**
**Advocates**
**Visakhapatnam**
**Ph:0891-2755164**

**IN THE HONOURABLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.83/2017**

**Between:**
**1. M/s.S.R.G Mineral & Metals, rep.by its proprietor, Sri Naval Kishore Khaitan**
**2. Sri Naval Kishore Khaitan ...Plaintiffs**
**And:**
**1. HDFC Bank, rep.by its Branch Manager, Gajuwaka Branch, Visakhapatnam.**
**2. Bank of Maharashtra, rep. by its Chief Manager, Binayaka Complex**
**3. M/s. Tirupati Fuels Private Limited, rep.by its President, Mr.Ramesh Sharma**
**4. HDFC Bank, Jagadamba Centre Branch, Jagadamba Centre, Visakhapatnam. ...Defendants**

**Summons to 3rd defendant**

**To**
**3rd defendant**
**M/s.Tirupati Fuels Private Limited, rep. by its President,**
**Mr. Ramesh Sharma, aged about 57 years, Plot No.21, 30, 31 IDA, Parawada, Visakhapatnam, Andhra Pradesh.**

Whereas the plaintiffs filed the above suit against you and others for the reliefs mentioned therein. Please take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable II Addl. District Judge Court, Visakhapatnam on 20-11-2017 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

**(By order of the Hon'ble Court)**
**Tatavarthy Law Chambers(TLC)**
**T.V.S.K.KANAKA RAJU**
**M.A.S.PRABHA**
**Advocates**
**Visakhapatnam**
**Ph:0891-2755164**

